నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 13, జూలై 2024 పేజీలు - 8

## ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 28,20,554.

# దోబుచులాడుతున్న వరుణుడు

### వర్షాలు కురిసేది ఎన్నడో ?
### సరైన వానలు లేక అన్నదాతల ఆందోళన
### చిరుజల్లులు మినహా భారీ వర్షాలు కురవడంలేదు
### వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు పైనే
### అన్ని సిద్ధంగా ఉన్నా వర్షం కోసం ఎదురుచూపులు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వర్షాకాలం సీజన్ ప్రారంభమై నెలరోజులు దాటినప్పటికి వరుణుడు మొఖం చాటేశాడు. దీంతో వానాకాలం సాగుకోసం రైతాంగం భూములను దుక్కి దున్ని చదును చేసి సిద్ధం చేశారు. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అన్ని అందుబాటులో ఉన్నా వర్షాలు సకాలంలో కురియకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ కూడా సరిపోను వర్షపాతం నమోదు కాలేదు. కొంతమంది రైతులు మృగశీర కార్తిలో పడిన తొలకరి జల్లులకు నాటిన విత్తనాలు మొక్కదశలో వాడిపోతున్నాయి. పలువురు అన్నదాతల పెద్ద వర్షాలు పడితే విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉన్నారు. తొలుత విత్తనాలు నాటిన రైతులు ఆ మొక్కలు ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు ముందుగా ప్రకటించిన విషయం తెలిసిందే. వాతావరణశాఖ చెప్పిన విధంగా రైతులు సాగుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులు సాగు ప్రణాళికను సైతం ముందుగానే సిద్ధం చేశారు. కానీ వర్షాలు కురియకపోవడంతో ఉమ్మడి జిల్లాలో ఎక్కడ కూడా విత్తనాలు పూర్తిస్థాయిలో నాటకపోవడంతో పాటు కుంటలు, చెరువులు, నెర్రెలు పారాయి. వర్షాల కొసం అన్నదాతలు ఆకాశం వైపు ముఖంపెట్టి ఎదురుచూస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా ఆలస్యంగానే వర్షాలు కురిశాయి. ఈ సారి కూడా వాతావరణశాఖ వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలియ చెప్పడంతో రైతన్నలు విత్తిన విత్తనాలు మొక్కదశలోనే ఎండిపోతున్నాయని ఇప్పటికైన పెద్ద వర్షం కురిస్తే తప్పా రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి దాపురించింది. సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం రైతులకు రైతు బంధు డబ్బులు వేయకపోవడంతో అన్నదాతలు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుబంధుపై నిజనిర్ధారణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందని, రైతులకు వెంటనే రైతుబంధు వేసి ఆదుకోవాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతు సంఘాలు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రైతులకు సీజన్ ప్రారంభం కాకముందే రైతుబంధు డబ్బులను బ్యాంకు ఖాతాలో వేసినప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుబంధుపై పలు అంశాలను లేవనెత్తుతు వానాకాలం సీజన్‌లో రైతులకు రైతుబంధు వేయలేకపోయింది.

మిగతా 2లో

### ప్రభుత్వ స్కూల్ నందు
# బ్యాటరీలు చోరి చేస్తున్న ముఠా అరెస్ట్
### 100 బ్యాటరీలు స్వాధీనం
### డిఎస్పీ కొలను శివరాం రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**



నల్గొండ జిల్లాలో ప్రభుత్వం పేద విద్యార్థులకి కంప్యూటర్ పరిజ్ఞానం, డిజిటల్ క్లాసెస్ విద్యను అందించాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వ స్కూల్స్‌కి కంప్యూటర్ పరికరాలతో పాటు వాటి నిర్వహణ కొరకు విలువైన బ్యాటరీలను అందచేసినాది. ఇట్టి బ్యాటరీలను నల్గొండ జిల్లాలో గత కొంత కాలముగా వరుసగా చోరి చేస్తుండగా జిల్లా విద్యాశాఖ అధికారుల

మిగతా 2లో

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉద్దీపన కార్యక్రమాలను తన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించాలని, రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### సీజనల్ వ్యాధుల పై దృష్టి పెట్టాలి
### ధరణి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం మండలంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, జెడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమొహమత్సవం సందర్భంగా మొక్కను నాటారు. అనంతరం వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పై వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాలని, జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలోని కాలి ప్రదేశంలో పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. నెల తర్వాత మళ్ళీ తనిఖీ చేస్తానని అన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ధరణిలో పేరుకుపోయిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందించారు. ధరణి దరఖాస్తులు చేసుకున్న రైతులను ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు.

మిగతా 2లో

సూర్య



# దోబుచులాడుతున్న వరుణుడు

*(మొదటిపేజీ తరువాయి)*

ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి రైతులకు రైతుబంధు వేయాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాలు సకాలంలో కురియకపోవడంతో పత్తి విత్తనాలు నాటకపోవడంతో పాటు వరి నారు పోసుకొని వరుణ దేవుడి కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో నేటి వరకు ఏ ఒక్క కుంట, చెరువు నిండక పోవడంతో వ్యవసాయ బోర్లు సైతం నీరు పోయడం లేదు. ఇటు కుంటలు, చెరువులు, నిండకపోవడంతో పాటు బోర్లు పోయకపోవడంతో కొద్దిపాటి నారుమళ్లు పోసుకున్న రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నల్గొండ ఉమ్మడి జిల్లా రైతాంగం వరుణదేవుడి కోసం వేయి కనులతో ఎదురుచూస్తున్నారు.

# బ్యాటరీలు చోరి చేస్తున్న ముఠా అరెస్ట్

*(మొదటిపేజీ తరువాయి)*

ఫిర్యాదుల మేరకు నల్గొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పోలీసు నేర విభాగంలో పనిచేస్తున్న పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పక్కా సమాచరాంతో నల్గొండ సిసిఎస్, శాలిగౌరారం పోలీసులు సంయుక్తంగా కలిసి నకిరేకల్ నుండి శాలిగౌరారం మీదుగా హైదరాబాద్‌కు బ్యాటరీల లోడ్‌తో వెళుతున్న ట్రాలీ ఆటోను శాలిగౌరారం గ్రామ పరిధిలోని ఎక్స్ రోడ్‌లో ఆపి విచారించగా ఇట్టి బ్యాటరీలను నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ స్కూల్‌లలో చోరి చేసినామని తెలిపారు. పట్టుబడిన ఇరువురు నేరస్థుల ఇచ్చిన సమాచారం మేరకు నకిరేకల్ పట్టణంలో మరొక దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులను అదుపులోకి తీసుకొని వాటి ఇంటి వద్ద ఉన్న చోరి చేసిన బ్యాటరీలను స్వాధీన పరచుకున్నాడు. నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. గోపగాని జగన్ తండ్రి వెంకన్న, నకిరేకల్ పట్టణం, రెండవ వ్యక్తి ఆవుల తిమ్మయ్య తండ్రి వెంకన్న నకిరేకల్, ఆవుల సంజీవ తండ్రి వెంకయ్య నకిరేకల్ పట్టణం, నాగిళ్ల నాగరాజు తండ్రి రాములు నకిరేకల్ నల్గొండ జిల్లా ఈ ముఠాలోని మరో 4గురు మహిళా నేరస్తులు పరారీలో ఉన్నారు. ఇట్టి ముఠా సభ్యులను పట్టుకోవడంలో నల్గొండ సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శ్రీఎమ్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పి.రాజశేఖర్ ఇన్స్‌పెక్టర్ నకిరేకల్, కె.కొండల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శాలిగౌరారం, డి.సైదులు ఎస్.ఐ శాలిగౌరారం, గోపి కృష్ణ యస్.ఐ అయిలయ్య యస్.ఐ సిబ్బంది జి.విష్ణు వర్ధనగిరి, లింగారెడ్డి, శ్రీధర్ రె డ్డి, ఇతర సిబ్బంది సహకారంతో నేరస్థులను పట్టుకోవడం జరిగింది. ముఠా సభ్యులను పెట్టుకోవడంతో ప్రభుత్వ కనబర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

***ఎయిర్‌టెల్ టవర్ రేడియో రిమోట్ యూనిట్ దొంగ అరెస్ట్...***

గత కొంత కాలం నుండి ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాలో పలు ఎయిర్‌టెల్ సెల్‌టవర్‌లకు 5జీ సిగ్నల్స్ కోసం బిగించే రేడియో రిమోట్ యూనిట్‌లను దొంగిలించి వాటిని హైదరాబాద్‌లోని నాంపల్లి దీరావత్ నగేష్‌కు తెలిసన మున్నా అనే వ్యక్తికి కొంచెం తక్కువ దరకు అమ్మి వచ్చిన డబ్బులను వారు సమాన వాటాలుగా పంచుకునేవారు. ఈ విధంగా చౌటుప్పల్, నార్కట్‌పల్లి, నకిరేకల్, సూర్యాపేట, మాడ్గులపల్లి, భువనగిరి, వాడపల్లి, మిర్యాలగూడం, చింతపల్లి, తిరుమలగిరిసాగర్, బాలనగర్, తదితర ప్రదేశాలలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్‌పల్లి సిఐ కె. నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై అంతిరెడ్డి, సిసిఎస్ హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్దన్ గిరి, నార్కట్‌పల్లి పిఎస్ హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ గిరిబాబు, శ్రీనులు కలిసి ఇట్టి నేరస్తులను చెర్వుగట్టు గ్రామ శివారులో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,20,000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీరేశం వివిఎం పేరుతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించి పేద విద్యార్థులకు సేవలందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఒక మంచి లక్ష్యంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే వీరేశంకు తన పూర్తి సహకాలను అందిస్థామని తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతే పేద పిల్లల కోసం ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థాపించడం పట్ల ఆయన ఎమ్మెల్యే వీరేశంను అభినందించారు. విద్యతో పాటు ఇతర రంగాలలోను సేవలు అందించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో విద్య ముఖ్యమని అన్నారు. జీవితంలో పైకి రావాలంటే విద్యనే ఆధారం అని అన్నారు. మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేద, అణగారిన పిల్లలకు ఇంగ్లీష్ మాధ్యమంలో ఉచిత విద్యనందించాలన్న సంకల్పంతో 2015 నుండి ఆలోచించి ముఖ్యుల సలహాతో వివిఎం పాఠశాలను స్థాపించామని తెలిపారు. మాజీ శాసనమండలి సభ్యులు ఫోర్ల రవీందర్, డిఈఓ భిక్షపతి, టిఆర్టీయు జిల్లా అధ్యక్షులు హరికుమార్, టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షలు ఎడ్ల సైదులు, ఇతర అసోసియేషన్ల అధ్యక్షులు ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీ, ఎమ్మెల్యేలు వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.

# పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు



హాలియా, మేజర్‌న్యూస్ : పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్. నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ అంగడిబజార్‌లో నివసిస్తున్న నరంధాసు వెంకటయ్య అనారోగ్యంతో మరణించారని తెలిసి వారి పార్థివదేహానికి పులామాల వేసి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగిరెడ్డి, కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి వున్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*(మొదటిపేజీ తరువాయి)*

జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించి పదికి పది జిపిఏ తెచ్చుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని పేర్కొన్నారు. అనంతరం టీచర్ల హాజరు, తదితర రిజిస్టర్లను పరిశీలించారు. తిరిగి వెళ్తున్న క్రమంలో మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ జె.వెంకటేశ్వర్ రావు, మండల వైద్యాధికారి స్రవంతి, మండల విద్యాధికారి రవి, డిటి లాలు నాయక్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఆర్ఐ సుందరి మట్టయ్య, పంచాయతీ కార్యదర్శి శివనాయక్, ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మేలుకొల్పుతు సుప్రభాత సేవా కార్యక్రమము





భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో వెలసిన శ్రీ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 5 గంటలకు స్వామి వారిని మేలు కొల్పుతు ఆర్చకులు స్వామి వారికి ప్రప్రధమ సేవ సుప్రభాత సేవ కార్యక్రమమును నిర్వహించారు. ఉదయం 7 గంటలకు వేద పండితులు తులసీదళాలు,పలురకాల పూలతో సహస్రనామార్చన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులు సకల దేవతలు కొలువై ఉన్న గోపృష్ఠ దర్శనాన్ని చేసుకున్నారు.10:30 నిమిషాలకు వెంకటేశ్వర స్వామి పద్మావతి,ఆలివేలు మంగమ్మ కళ్యాణ మహోత్సవంను వేలాది భక్తుల మధ్యలో కనులపండుగగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణం అంగరంగభైవంగా నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ జరిగినది.శుక్రవారం శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర దేవాలయంను సిరిసిల్ల డిఆర్‌డిఓ శేషాద్రి దర్శించుకున్నారు.

# వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో కరుణాకర్




అడవిదేవుపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం అడవిదేవులపల్లి మండలంలో వన మహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాలలో పెండింగ్ పనులను పర్యవేక్షణ చేయడంతో పాటు అడవిదేవులపల్లి ఉల్సాయపాలెం గ్రామాలలో కమ్యునిటీ, ముదిమాణిక్యం గ్రామ పంచాయలతీలో అవన్యు ప్లాంటేషన్, హోమ్ స్టెడ్ ప్లాంట్స్ ఇంటింటికి ఆరు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కారక్రమంలో ఎంపీఓ ఏపిఓ, పిఎస్‌లు, ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామి దేవాలయం నందు హరితహారం

## మొక్కల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మార్వో సురేందర్ రెడ్డి



చింతలపాలెం మేజర్ న్యూస్: హరితహారంలో భాగంగా చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశిల్దార్ సురేందర్ రెడ్డి, ఎస్సై సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశిల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను జాగ్రత్తగా సంరక్షించాలని, చింతలపాలెంలోని అతి పురాతనమైన ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వర శివాలయంలో ఈ కార్యక్రమంలో ఎంతో సంతోషకరమన్నారు. ఎస్సై సైదిరెడ్డి మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగం కావడం సంతోషంగా ఉందని పచ్చదనంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణ రె డ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సిపిఐ మండల కార్యదర్శి రవి, గుజ్జుల నరేందర్ రెడ్డి, చింతిరాల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక జాతీయ మహా సభలను జయప్రదం చేయండి

## – కొడారి వెంకటేష్

భువనగిరి మేజర్‌న్యూస్:ఈనెల 14వ తేదిన జన విజాన వేదిక జాతీయ మహసభలను బెంగళూరులోని బసవపురం మేన్ రోడ్డులో గల ఆర్కె కన్వెన్షన్ హల్‌లో నిర్వహిస్తున్నట్టు భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాటలాడుతు గత 36సంవత్సరాలుగా ప్రగతి కోసం సైన్స్,ప్రజల కోసం సైన్స్,శాంతి కోసం సైన్స్,స్వాలంబన కోసం సైన్స్ అనే నినాదంతో మేరుగైన పౌర సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని తెల్పారు. ఈ సందర్భంగా తెలుగు ఉభయ రాష్ట్రలతో పాటు కర్ణాటక,మహరాష్ట్ర, కొల్‌కత్త, చెన్నై లాంటి నగరాలలో పని చేస్తుందని తెల్పారు.యువతీ యువకులు ఈ వేదిక లో చేరి మూడ నమ్మకాలను,మూడ విశ్వాసాలను విడనాడి "సైన్స్ పురోభివృద్దికి" కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మేకల దొంగలకు జరిమాన విధించిన జడ్జి



భువనగిరి, మేజర్‌న్యూస్ఃమోత్కూర్ మండల పరిదిలోని ముసిపట్ల గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం, షాకపురం నవీన్‌లు మండల పరిదిలోని బుజిలాపురం, పాటిమట్ల గ్రామాలలో మేకపోతుల ను దొంగతనం చేసి 2022లో ఆరెస్టు అయినారు. పోలీసులు కేసు నమోద్ చేసినారు. దొంగతనానికి సంబందించిన సాక్ష్యాలను పోలీసు లు రామన్నపేట కోర్టులో ప్రవేశ పెట్టడడంతో విచారణ చేసి సాక్ష్యా ధారాల ఆదారంగా ఐపిసి సెక్షన్ 380 ప్రకారం దోషులకు 12వేల చొప్పున జరిమాన విధిస్తూ గురువారం తీర్పు జడ్జి ఇచ్చారు.

# నాటుసారా కేసులో ముగ్గురు బైండోవర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నాటుసారా నిర్మూలనలో భాగంగా మండల వ్యాప్తంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చిన్నగారకుంట, యల్లప్పకుంట, జల్మాలకుంట తండాలకు చెందిన భూక్యా పద్మ, గుగులోతు పాప మ్మ, భూక్య లక్ష్మి అను ముగ్గురు మహిళలు నాటుసారా తయారు చేయొచూ పట్టుబడగా మండల డిప్యూటీ తహసిల్దార్ ధరవత్ లాలునాయక్ ఎదుట శు క్రవారం హాజరుపరచారు. ఈ సందర్భంగా ఆయన వారికి బైండోవర్ విధించారు. బైండోవర్ ఉల్లంఘించిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరిగుతుందని ఆయన తెలిపారు.

# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవాన్ని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో భగత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశా లలో ఉపాధ్యాయునిగా పనిచేసిన సామ రవీందర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో యూత్ సభ్యులు వారికి సన్మాన మహోత్సవాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష కార్యదర్శులు చూడి విజయ రెడ్డి, పవన్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, వెంకటాచారి, సదానంద చారి, సుమన్, సందీప్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** ప్రజలు ఎన్నుకున్న పదవికి మాత్రమే ఐదేళ్ల తర్వాత విరమణ ఉంటుం దని, ప్రజాసేవకు కాదని వెంకటంపేట మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి అన్నారు. తీదేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాద్యాయులకు విడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు.



ప్రధానోపాధ్యాయులు సురేందర్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. బదిలీ పైన వెళ్లిన ఉపాద్యాయులు పెద్దన్న, పద్మ చారి, సత్యవతి, మనోహర్, మధు,ప్రవీణ్, రవిలకు, తీదేడు ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు,విద్యార్థులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సురేందర్, మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మద్రు పాండురంగారావు,మాజీ సర్పంచ్‌లు దాసరి శ్రీనివాస్ యాదవ్, రావు, వెంకట నర్సింహ రావు, కాయితి. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, శ్రీరాము లు, ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు, గ్రామ ప్రజలు, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు వోలి సుధీర్ కుమార్, అన్వర్, వాసు దేవరెడ్డి తదితరులు ఉన్నారు.

**మునగాల :** మండలంలోని కలకోవ పాధామిక పాఠశాల లో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఉపాధ్యాయులు సుబాష్ చంద్ర బోస్,విక్రమ్ రెడ్డి, రాములు లు బదిలి అయ్యారు.కాగా పాఠశాల లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత,మాజీ ఎంపిటీసీ గన్నా భవాని లు హాజరై ఉపాధ్యాయుల విద్యాభివృద్ధికి చేసిన కృషి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్‌లు సుధాకర్, వెంకన్న, హెచ్‌ఎమ్ శ్రీనివాస్,గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

**మునగాల :** ఉపాధ్యాయులు అంకిత భావం తో పని చేయాలని డిఇఓ అశోక్



అన్నారు. మండలంలోని బరాఖత్‌గూడేంలో బదిలి వెళ్ళిన ఉపాధ్యాయులకు ఏర్పా టు చేసిన వీడ్కోలు ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల కృషిని అభినందిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ ఓరుగంటి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** మండల పరిదిలోని సంఘ్య తండా ప్రాథమిక పాఠశాలలో గత 9




సంవత్సరాల నుండి మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించి, విద్యార్డులను పాఠశాలకు రప్పించిన ఘనత ఉపాధ్యాయుడు నరసయ్యను ఘనంగా సన్మానిం చుకున్నారు. ఈ సందర్బంగా సంతోష్ నాయక్ మాటలాడుతు విద్యార్డులకు విద్యను భోధించి, వారిని ఉన్నత శిఖరాలకు తీసుకుని పోయే విధంగా తర్ఫిదు ఇచ్చిన ఉపాధ్యాయులకు గ్రామము తరుపున కృతజ్ఞతలు తెల్పారు.క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్డులకు అందించారని తెల్పారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్డులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్డులు ముందుకు సాగుతారని తెల్పారు.ఈ కార్యక్రమములో ఎచ్ఎం శ్రీనివాస్, నాయకులు,ప్రజలు పాల్గోన్నారు.

# రేషన్ షాపు తనిఖీ

కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ సూర్యనారాయణ, ఉప తహశీల్దార్ అనిల్ బాబుతో కలిసి రేషన్ షాపు తనిఖీ చేశారు. స్టాక్, రిజిస్టర్లు పరిశీలించారు.



# శివ స్వాముల బృందం రూ॥10వేల ఆర్ధిక సహాయం



భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన ప్రిన్స్ టైలర్ రాచర్ల శంకరప్ప ఆనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు శివ స్వాముల బృందం చే రూ॥10వేల ఆర్థిక సహాయంను అందించారు.

# ఆటో డ్రైవర్లకు కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**– ఎండి ఇమ్రాన్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో ఆటో డ్రైవర్లకు కాంగ్రేస్ పార్టీ ఇచ్చినప హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేసారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని హైద్రాబాద్ చైరస్తాలో ఇండియన్ ఆటో డ్రైవర్ యూనియన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిధిగా ఎండి ఇమ్రాన్ పాల్గోన్ని జెండా ఆవిష్క రించారు.అనంతరం మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఉచిత బస్ ప్రయా ణం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమ్యగోచరంగా తయారైనాయని అన్నారు.ప్రతి కుటుంబానికి రూ॥10వేల ఆర్దిక సహాయం చేయాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు,గనబోయిన వెంకటేష్,సల్మాన్,శ్రీను,చాంద్ తదితరులు పాల్గోన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఎ.యన్.యంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**– కల్లూరి మల్లేశం**



భువనగిరి మేజర్ న్యూస్ : అవుట్ సోర్సింగ్ ఎ.యన్.యంలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా శుక్రవారం వీరి ఉద్యోగ కాలన్ని పెంచుతు,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కొరుతు తెలంగాణ యునైటెడ్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండుతో కలసి డిఎం ఎచ్‌వోకు వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 2300 మంది అవుట్ సోర్సిండ్ ద్వార గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,గుర్తింపు కార్డులు, పి.ఎఫ్,ఈయస్.ఐ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో యూనియన్ నాయకులు కవిత,మంజుల, సంధ్య, తేజ,పద్మ, ప్రశాంతి, జమున పాల్గోన్నారు.

# టి.యన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు మురళికి సన్మానం

**కట్టెల శివ కుమార్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శుక్రవారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్రం స్టేట్ అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎన్డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్, టీఎన్జీ వోస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి బీసీ కులానికి చెందిన నాగిళ్ల మురళి అధ్యక్షుడు అయినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అయిన కట్టెల శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నుండి 1982 లాస్‌లో ఉన్న నష్టాలలో నడుస్తున్న ఎన్‌డిసిఎంఎస్‌ను గత మూడు సంవత్సరాలుగా అనేక బ్రాంచీలు జిల్లా లేవల్ను ఏర్పాటు చేసి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 90 లక్షల నష్టాలలో ఉన్న ఎన్డీసీఎంఎస్‌ను ప్రస్తుతము మూడు కోట్ల లాభాలోకి నడిపించిన ఘనత వీరికి దక్కుతుందని తెలియజేసినాడు. ఎన్జీవోస్ ఉద్యోగస్తుల అందరితోనూ స్నేహపూర్వకంగా మెలిగి వారి మంచి చెడులను జిల్లాలో మొత్తంగా పరిశీలించి వారి సమస్యలపై ఎనలేని పోరాటం చేయాలని తెలుపుతూ వారికి మరొకసారి మా అసోసియేషన్ తరపు నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన, రాష్ట్ర కార్యదర్శి కమ్మలా నరేష్ సురేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నిమ్మల లింగయ్య వృతి రిత్యా వ్యాపారం కోసం వెళ్ళగా గురువారం బైక్ అదుపు తప్పి మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో రోడ్డు ప్రమాదంలో మరణించినారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ శుక్రవారం నిమ్మల లింగయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించినారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, జిల్లా నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, జిల్లా వెంకన్న, కుంభం భూపాల్ రెడ్డి, పోగుల ప్రకాష్, దేప జాన్ రెడ్డి, కోడి చంద్రయ్య, కుంభం రామ్ రెడ్డి, సోమగాని రమేష్, పగిళ్ళ శ్రీనివాస్, గజ్జెల నరేందర్, పిట్టల శ్రావణ్ కుమార్, కోడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ జ్వరాలతో మంచం పట్టిన తెల్లబల్లి

నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తెల్లబల్లి గ్రామంలో జనం డెంగీ జ్వరాలతో మంచం పట్టారు.ప్రతి ఇంటికి ఒక్కరు, లేదా ఇద్దరు జ్వరంతో భాధ పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల సరైన అవగాహన కల్పించక పోవడం వల్నే ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి ప్రాణంతం కాక ముందే ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తమై చికిత్స చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కుంభం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మెట్టు శ్రీనివాస్ రెడ్డి



బీబీనగర్, మేజర్,న్యూస్ ః ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా కుంభం శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ఎన్నికై,పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడుతూ బీబీనగర్ సహకార సంఘం అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వాలని చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రషర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,వలిగొండ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టం కరుణాకర్ రెడ్డి,ఆముదాల పాండు,రామస్వామి నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న చందుపట్ల వెంకటేశ్వర్లు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః శుక్రవారం హైద్రాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ విస్తృత సమావేశంలో భువనగిరికి చెందిన పార్టీ రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.వీరితో పాటు బిజెపి పార్టీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని తుర్పుగూడెం గ్రామానికి చెందిన రాజు తాటి చెట్టు నుండి పడడంతో వారి కుటుంబాన్ని పరామార్శించడానికి గ్రామానికి చెందిన డా॥చింత కింద వెంకటేశ్ కుటుంబం పోతున్న సమయంలో ప్రమాదానికి కారు గురి కావడంతో గామాలు పాలైన సందర్బంగా వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడి బిక్షమయ్య గౌడ్ పరామార్శించినారు.ఈ కార్యక్రమములో పలువురు నాయకులు పాల్గొన్నారు.







# పీర్ల కొట్టంను పరిశీలించిన యేల్లంల సంజీవ రెడ్డి



భువనగిరి (మోటకొండూరు)మేజర్‌న్యూస్ఃపీర్ల పండును పురష్కరించుకుని మోటకొండూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు యేల్లంల సంజీవ రెడ్డి పీర్ల కొట్టంను పరిశీలించారు.రాబోయె రోజులలో పీర్ల కొట్టం మరమత్తులను చేయిస్తానని హామీ ఇచ్చారు.పండుగను అందరు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.కులమతాలకు అతీతంగా ఈ సండుగను అందరు చేసుకుంటారని తెల్పారు.వీరి వెంట కాంగ్రేస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి మహేందర్,ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్,మైనార్టి నాయకులు ఎండి మంజూరు,ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు ఇప్ప మహేష్ పాల్గొన్నారు.

# ఆర్‌టిసిలో పాత పద్దతిలో నియామకాలు చెపట్టిలి

**– దండు నరేష్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నిండుతాయని ,కాని నేడు నియామకలను చెప్పట్టక పోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ముఖ్యమంత్రా ఆర్‌టిసిలో పాత పద్దతిలోనే నియామకాలలోనే చెపట్టాలని ఆర్‌టిసిలోని కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్న కార్మికులకు పాత పద్దతిలోని నియామకం చెపట్టాలని కోరుతు శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్‌కు వినతి పత్రంను దండు నరేష్ ఆద్వర్యలో ఇవ్వడం జరిగినది. ఈ సందర్బంగా దండు నరేష్ మాటలాడుతు ఆర్‌టిసిలో కాంట్రాక్టర్ పద్దతిలో పని చేస్తున్న ఎవతో మంది యువకులు ఐటిఐ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారని తెల్పారు.కాని నేడు ఎండి సజ్జనార్ లేని పోని కొత్త కొత్త టెస్టులుతో నిరుద్యోగులతో ఆటలాడకుంటున్నారని ఆవేదన వ్యక్త పరిచినారు. అలాగున కాకుండ పాత పద్దతిలోనే నియామకాలను చెపట్టాలని కోరారు.లేనిచో 96 డిపోలలో ఉన్న ఆవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న కార్మికులు సమ్మెకు సిద్దం అని తెల్పారు.

# పారిశుద్దం పనులను చేయిస్తున్న కౌన్సిలర్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 8వ వార్డుకు చెందిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి ప్రతి రోజు వార్డులో పర్యటిస్తు,ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చుతు,ఈ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాదులు ప్రభలకుండ వార్డులోని అన్ని ప్రాంతాలలో మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయిస్తున్నారు.అందులో భాగంగా సీతానగర్ కాలనీలో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి సహకారంతో కాలనీలో చెత్త,గడ్డిని శుభ్రం శుక్రవారం చేయించినారు.ఈ కార్యక్రమములో సానటరీ ఆన్సెపెక్టర్ రజిత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య గౌడ్‌ను పరామర్శించిన సుధా ఎమేందర్ గౌడ్, బొలగాని జయరాములు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇటీవల గీత వృత్తిలో ప్రమాదానికి గురైన గుండ్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గంధమల్ల బాలయ్యగౌడ్ గారిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి భరోసా ఇచ్చిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంద్ర గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలతో భవిష్యత్తులో తాటి చెట్లు ఎక్కకుండా ఉన్న గీత కార్మికుడు గంధమల్ల బాలయ్యకు ఎక్సైజ్ అధికారులు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను తొందరగా మంజూరు చేయాలని జిల్లా ఎక్సైజ్ అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గుండ్లపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గంధమల్ల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్లపల్లి హరిబాబు గౌడ్, కార్యదర్శి సుధగాని వెంకటేష్ గౌడ్, పెద్దగౌడు దూశెట్టి హరిశంకర్ గౌడ్, గుండ్లపల్లి కృష్ణ గౌడ్, మచ్చ నరసింహ గౌడ్, గుండ్లపల్లి రమేష్ గౌడ్, గుండ్లపల్లి రాము గౌడ్, పచ్చిమట్ల నరేష్ గౌడ్, సుధాగాని పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ చైర్మన్ భార్గవ్, మున్సిపల్ కమీషన్ మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ లే అవుట్ 3 మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కటు నాటే కార్యక్రమం అన్ని వార్డులకు విస్తరించాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి తల్లిని దర్శించుకున్న కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి

భువనగిరి మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి భువనగిరి పట్టణ సమీపంలోని ప్రముఖ దేవాలయం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంటన మాజీ రైతు మండల కో-అర్డినేటర్ తీపి రెడ్డి మేఘూరెడ్డి, పట్టణ ప్రదాన కార్యదర్శి గజ్జెల్లి రవి తదితరులు పాల్గోన్నారు.



## యాదగిరిగుట్టలో పద్మశాలి సంఘం ఎన్నికలు

### అధ్యక్షుడిగా ఎర్రగుంట్ల వెంకటేష్






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవికి ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఉత్కంఠ జరిగిన ఈ పోరులో అధ్యక్షుడిగా గుంట్ల వెంకటేష్ తన సమీప అభ్యర్థి మార్గం యాదగిరి పై 145 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా దీకొండ వెంకటేష్ కోశాధికారిగా మధుసూదన్ విజయం సాధించారు. వీరంతా ఒకే ప్యానెల్ లో పోటీ చేసిన వారు కావడం విశేషం. విజయం సాధించిన వీరికి స్థానిక పద్మ శాలీలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఓటర్లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడు తామని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని విజేతలు పేర్కొ న్నారు. పలువురు వీరిని సన్మానించి అభినందనలు తెలిపారు. గెలిచినవారు అంద రూ కలిసి వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

### దామోదర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ కమిటీలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎన్నికలలో పోటీ చేయవచ్చని వివరించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు పోటీ చేయడానికి అర్హులని వెల్లడించారు. ఓపెన్ సిస్టం ద్వారా ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20 వరకు నామినేషన్, 22 నుంచి 26 వరకు స్క్రూటీని, 28న అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకునిగా ఎదగడానికి యూత్ కాంగ్రెస్ మొదటి మెట్టని అన్నారు. ఎన్నికలలో పోటీ తత్వం పెరగాలని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో నల్లగొండ జిల్లాను మొదటి స్థానంలో నిలపడంతో పాటు పార్టీని బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్, నల్గొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, జనరల్ సెక్రటరీలు పుట్ట రాకేష్, మంచికంత సిద్ధార్థ, నల్గొండ టౌన్ అధ్యక్షులు గాలి నాగరాజు, ఉపాధ్యక్షులు నందిని, నల్గొండ మండల అధ్యక్షుడు కొప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల అధ్యక్షుడు కుసుకుంట్ల రాజి రెడ్డి, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు అజార్, ప్రవీణ్, మామిడి కార్తీక్, పాదం అనిల్, వంశీ, పవన్ యాదవ్, సల్ల నరేష్, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, హరి ప్రసాద్, అజారుద్దీన్ పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు హార్ధిక శుభాకాంక్షలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ (ఎస్సి కార్పొరేషన్) చైర్మన్ గా నియమితులై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నగరిగారి ప్రీతంను మునుగోడు మండలం కొంపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి దుర్గాప్రసాద్ హైదరాబాద్‌లోని తన నివాసంలో శాలువా కప్పి హర్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి రుణాలను మంజూరు చేయించాలని, ఎస్సీ కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని కోరామన్నారు. అదేవిధంగా ఎస్సీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించాలని కార్పొరేషన్ చైర్మన్ కోరామని ఒక ప్రకటనలో తెలిపారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ (ఎస్సి కార్పొరేషన్)



చైర్మన్ గా నియమితులై శుక్రవారం హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ సాంఘీక సంక్షేమ భవన్‌లో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి ప్రమాణ స్వీకారం చేసినన ప్రీతమ్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారందరికీ రుణాలను మంజూరు చేయుటకు కృషి చేయాలని కోరారు.

## భువనగిరి మున్సిపాలిటిలో ప్రతి శుక్రవారం "డ్రై డే"కార్యక్రమము

భువనగిరి మేజర్‌న్యూస్ః ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న "డ్రై డే " కార్యక్రమములో భాగంగా ఈ శుక్రవారం భువనగిరి పట్టణంలోని సర్ధార్ నగర్ కాలనీలో జిల్లా స్దానిక సంస్దల ఆదనపు కలెక్టర్ కె,గంగాధర్ మరియు భువనగిరి మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి పాల్గోని పర్సలాలలో నిల్వ ఉన్న మురికి నీటి యందు దొమల నివారణ కొరకు అయిల్ బాల్స్‌ను వేసినారు. అనంతరం వారు మాటలాడుతు భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమమును చేపడుతామని తెల్పారు. అందుకు ప్రజలు అప్రమత్తగా ఉండి దొమలను తరిమి కొట్టుటకు ,వ్యాప్తి చెందకుండ ఉండుటకు నిల్వ ఉన్న వాటిని పాత్రలలో,గొబ్బరి చిప్పలలో, కూలర్లలో, పూలికుండిలలో, గుంతలలో నీరు నిల్వ ఉండ కుండ చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు,మున్సిపాల్ అధికారులు పాల్గోన్నారు.



సూర్య



# ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్ బస్సు సీజ్ చేసిన ఆర్టీవో అధికారులు

## యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రైవేట్ ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2009 విద్యాహక్కు చట్టానికి విరుద్దంగా ఎన్సీఈఆర్టీ ముద్రించిన పుస్తకాలకు బదులుగా తమ సొంత పుస్తకాలను ముద్రించి 10 నుండి 15 వేల రూపాయలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. క్వాలిఫికేషన్ లేని టీచర్లను నియమించి విద్యార్ధుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుంటే అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని, అధికారులు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని వాహనాలు నడుతుండడంతో శుక్రవారం తనిఖీ చేయగా అధికారులు బస్సును సీజ్ చేసి దేవరకొండ బస్ డిపోకి తరలించామన్నారు. విద్యార్హతలు లేని వాళ్లు స్కూల్ నడపడానికి ఎంఈఓ సహకారంతో స్కూల్ నడుపుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బిషప్ సుదర్శనం






కోదాడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బిషప్ సుదర్శ నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కె.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా రూఫస్ నాయక్, ఉపాధ్యక్షులుగా రామారావు, ఏక్ కోర్నెలి, జాయింట్ సెక్రటరీగా బి గాబ్రియేలు, కోశాధికారిగా పరంజ్యోతి, చీఫ్ కో ఆర్డినేటర్‌గా జోసెఫ్ రాజు, ఆర్గనైజర్‌గా ఏసుపాదం, గౌరవ సలహాదారులుగా ప్రకాష్, కో ఆర్డినేటర్‌గా జె.సామ్యూల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సంతోష్ పాల్, జాషువారాజు, వినోద్, మహేందర్, డేవిడ్ సన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు బిషప్ సుదర్శనం మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందున పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## రూరల్ ఎస్సై బాలునాయక్

సూర్యాపేట రూరల్ మేజర్ న్యూస్ః ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని రూరల్ ఎస్సై బాలు నాయక్ అన్నారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో



పరిసరాలను పరిశుభ్రం చేశారు. గుబురుగా ఉన్న చెట్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో ఎఎస్సై రహిముద్దీన్ హెడ్ కానిస్టేబుల్ బాబు, సుదర్శన్, కానిస్టేబుల్ శోభన్ బాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, సతీష్, ఉపేందర్ రావ్, సిబ్బంది అంజయ్య, వెంకట్‌రెడ్డి, మురళీ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంజీవని న్యూరో వైద్యశాల ఏర్పాటు అభినందనీయం

## వైద్యులు జాస్తి సుబ్బారావు





కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో సంజీవని న్యూరో వైద్యశాల ఏర్పాటు అభినందనీయమని వైద్యులు జాస్తి సుబ్బారావు పేర్కొన్నారు. ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు జూకూరి అంజయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మహబూబ్ జాని, ప్రగతి నాగేశ్వరరావు, బి కృష్ణయ్య, వైద్యులు ప్రసాద్, రాఘువరావు, రామారావు, గుండు లక్ష్మీనర్సింహారావు, రేణుకమ్మ, నాగార్జునరెడ్డి, ఆకారపు రమేష్ పాల్గొన్నారు.

# కోర్టు భవన సముదాయముకు శంకుస్థాపన





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదాడలో 4 అంతస్థుల్లో నిర్మిస్తున్న 4 కోర్టుల భవన సముదాయము నిర్మాణ పనులకు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్, అధనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ జడ్జి సత్యనారాయణలు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ రూ.25 కోట్లతో భవన సముదాయం నిర్మిస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణం పూర్తైతే న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బందికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, చింతకుంట్ల రామిరెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎలకా సుధాకర్ రెడ్డి, దేవబత్తిని నాగార్జునరావు, కేవీఎన్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మేకల వెంకట్రావు, బొబ్బా కోటిరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, శరత్ బాబు, రాజారాం, శ్రీదేవి, సరికొండ హనుమంతరాజు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం

## పారచేతబట్టిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

## నేను నాయకుడిని కాదు సేవకుడిని



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః శుక్రవారం నాడు మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పట్టణ పారిశుద్య స్వచ్ఛంద కార్యక్రమం విజయవంతంగా రెండవరోజు పట్టణంలోని పలు వార్డులలో పాల్గొని పరిశీలించారు. 4 రోజులలో 48 వార్డులలో స్వచ్ఛ కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డ్రైనేజ్‌లను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామేల్‌ను విమర్శించడం అవివేకం

## రాంబాబు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్‌ను అనాలోచితంగా విమర్శించడం అవివేకమైన చర్య అని తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రింగు రాంబాబు అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో రింగు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేక కొన్ని దుష్ట శక్తులు జీర్ణించుకోలే క విమర్శించడం పనిగా పెట్టుకున్నారన్నారు. ఇకనుంచి ఎమ్మెల్యేని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవరకొండ మస్తాన్, జిల్లా నాయకులు తాటిపాముల సర్సింహ్మా, బొబ్బిలి జానీ యాదవ్, శంకర్ నానీ యాదవ్, సూరారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

## పట్టణ సీఐ రాము

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : లైసెన్స్, సంబంధిత పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాము పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు. పోలీసులు అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం పోలీసులపై చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్‌ను సన్మానించిన నాయకులు



శాలిగౌరారం మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరిగారి ప్రీతంకు నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ పెరిక వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, జిల్లా నాయకులు చింతపల్లి బాలకృష్ణ, శాలిగౌరారం యస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, నాయకులు అవుట మల్లేష్, అనిల్, తీగల నవీన్, దుపెల్లి శేఖర్, నూకల వెంకటేష్, చెన్నయ్య, హుస్సేన్ ఈ కార్యక్రమంలో పాల్గొని చైర్మన్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# నిర్లక్ష్యం నీడలో అధికారులు

## కస్తుర్భాగాంధీ బాలికల పాఠశాల భవనం పూర్తి అయిన ఓపెన్ చేయని అధికారులు



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం తిరుమలగిరిమండల డిప్యూటీ తహసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ కస్తుర్భాగాంధీ బాలికల పాఠశాల సొంతభవనం పూర్తయిన కూడా ఇంతవరకు అధికారులు ఓపెన్ చేయని పరిస్థితి ఉంది. అద్దె భవనంలో ఇరుకు గద్దుల్లో ఎలుకల బెడదతో నిద్రిస్తున్న బాలికలు ఆ అద్దె భవనం వాన వస్తే వలవల, గాలొస్తే గలల అనే రీతిలో ఉంది. తక్షణమే అధికారులు చొరవ తీసుకొని కస్తుర్భా గాంధీ పాఠశాల భవనం పూర్తి చేసి ఓపెన్ చేయాల్సిందిగా కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



తుర్కపల్లి మేజర్ న్యూస్ః మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై తర్కుపల్లి మండల కేంద్రంలోని హైస్కూల్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలసుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోడ భాగ్య మాట్లాడుతూ సంవత్సర కాలంగా కొడిగుడ్ల బిల్లులు చెల్లించడం లేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫాం ఇవ్వాలని సబ్సిడితో బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మధ్యాహ్న భోజన కార్మికులు బిపాషా తస్లీమా రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ సమాజంలో అందరి భాధ్యత



నడిగూడేం, మేజర్‌న్యూస్ : మొక్కల సంరక్షణ సమాజంలో అందరి భాధ్యత అని రత్నవరం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శారద అన్నారు. శుక్రవారం నడిగూడేం మండలంలోని రత్నవరం హైస్కూల్‌లో హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రజని,వెంకటా చారి,కె ప్రమీల, నరేంద్ర,వై నారాయణరావు, కరుణ, నందిగామ రామారావు ఉన్నారు.

# రైతులు రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ జిట్టా శ్యాం కుమార్



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండల పరిధిలో శుక్రవారం పెంచికల్ దిన్నెలో మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయమూర్తి శ్యాం శ్రీ ఆదేశంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో రైతు చట్టాలపై అవగాహన అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ఎదురయ్యే సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకొని 100 రూపాయల పైబడిన ప్రతికొనుగోలు రిజిస్టరీ పద్దతిలో చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలకు కావలసిన అర్హతలతో కూడిన భూమి రిజిస్టరీలు ఉంటేనే మేలు జరుగుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి కొనుగోళ్లు, అమ్మకాల సమయా లలో రిజిస్టరీలు తప్పనిసరి అని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేరేడుచర్ల తహసిల్దార్ సైదులు, పాలకీడు ఎస్సై లక్ష్మి నరసయ్య, రిటైనర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, బార్ సహాయ కార్యదర్శులు న్యాయవాది సుంకర ప్రదీప్తి, నగేష్, మాధవరెడ్డి, సుంకర క్రాంతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, న్యాయవాదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆర్ధిక సాయం



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండలంలోని కల్లూరు ఆవాస గ్రామం లాల్ లక్ష్మీపురంకు చెందిన శనగాని వంశీకి తండ్రి చిన్నతనంలో చనిపోయి తల్లి కూలిపనులకు వెళ్తూ ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా ఆర్ధికంగా ఇబ్బంది పడుతూ సూచింకు వెళ్లే ఆర్ధిక స్తోమత లేకపోవడంతో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించగా మిత్రుల సహకారంతో శుక్రవారం నాడు హుజూర్‌నగర్ సీనియర్ జడ్జ్ జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్‌ల చేతుల మీదుగా క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్, ప్రదీప్తి దంపతులు 20000 రూపాయల చెక్కును అందజేసి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# సీనియర్ సివిల్ జడ్జ్‌ను సన్మానించిన జింకల భాస్కర్



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః పెంచికల్ దిన్నె గ్రామంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి న్యాయ విజా న సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సీనియర్ జివిల్ జడ్జ్ జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్‌జడ్జ్ మారుతి ప్రదాస్‌ని శాలువాతో మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయపరమైప సలహాలు, సూచనలు రైతుల భూములు గురించి, వాల్టా చట్టాల గురించి గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి సమస్యలను కోర్టు పరిదిలోకి రాకుండా మనమే పరిష్కరించుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మాతరం యూత్ సభ్యులు కొప్పు రామకృష్ణ, సతీష్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది సుంకర క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సుంకర ప్రదీప్తి, జక్కుల వీరయ్య, నగేష్, రాథోడ్ పాల్గొన్నారు.

# రాజాపేట ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న నాగుల ఉపేందర్ యాదవ్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులుసట్టు తిరుమలేశ్ ఆధ్వర్యంలో మండలంలోని పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, తదితరులున్నారు.

## జెల్లా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో

# ఘనంగా చీకోటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు



రాజాపేట మేజర్ న్యూస్ః మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన సామాజిక వేత్త, జెల్లా ఫౌండేషన్ చైర్మన్ జెల్లా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పాదల వద్ద ధర్మ రక్ష ఫౌండేషన్ చైర్మన్ చీకోటి ప్రవీణ్ జన్మదిన వేడుకలను అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదగాని రాజు, కరుణాకర్, మధు, గణేష్, ప్రసాద్, నగేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# టీబీ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

**– హెచ్‌ఈఓ శ్రీనివాసులు**



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని హెచ్‌ఈఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 లోపు టీబీ వ్యాధి అంతం చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, తెమడతో రక్తం పడటం, ఆకలి మందగించటం వంటి వారిని గుర్తించి టీబీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. టీబీ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ మడిపడిగ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్‌లు రేణుక, మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ హేమాబాయ్, ఆశాలు లలిత, లీలావతి, రాణి, నాగమణి, వనజ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కామ్రేడ్‌కి నివాళులు అర్పించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గురువారం రాత్రి సిపిఎం సీనియర్ సభ్యురాలు తాడూరి వెంకట ప్రసన్న కుమారి అనారోగ్యంతో మరణించినారు. ఉదయం నల్లగొండ పట్టణంలోని వారి స్వగృహమున పార్థివదేహానికి అరుణపతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య, సలివోజు సైదాచారి, అన్న భీమోజు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# దశ్రునాయక్‌కు వినతి పత్రం ఇచ్చిన కట్టెల శివ కుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి డిఐఈఓకి దస్రు నాయక్‌ని కలిసి వినతిపత్రం అందజేసిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్. నల్గొండ జిల్లాలో ఇంటర్ కళాశాలల ఫీజులపై నియంత్రణ ఏర్పాటు చేయాలి. పర్మిషన్ లేకుండా ఇంటర్ కాలేజీలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్నటువంటి ఇంటర్ కాలేజీలకు హాస్టల్ పర్మిషన్ లేకున్నా యదేచ్ఛగా లక్షల రూపాయలు తీసుకుంటూ హాస్టల్ నడిపిస్తున్నారు. అప్లికేషన్ ఫామ్ పేరిట వెయ్యి నుండి 1500 రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది. జూనియర్ కళాశాలలో హెచ్ఇసి సీఈసీ ఒకేషనల్ గ్రూపులు నడపకుండా కేవలం బైపిసి ఎంపీసీ అడ్మిషన్స్ తీసుకొని నానో స్పార్క్ బ్యాచ్ గ్రూపులు అని లక్షల రూపాయలు దండుకోవడం జరుగుతుంది.



ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండా పెద్ద మొత్తంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. జూనియర్ కళాశాల ప్రైవేట్ యాజమాన్యం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బయటపెట్టకుండా విద్యార్థుల తల్లిదండ్రుల మోసం చేయడం జరుగుతుంది. క్రీడా ప్రాంగణాలు ల్యాబ్స్ లేకుండా ఒకే పర్మిషన్ తీసుకొని రెండు మూడు బిల్డింగ్స్‌లలో కాలేజీ రన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. రేకుల షెడ్లలో కాలేజీలు నడపడం వలన విద్యార్థులను తీవ్ర తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది కావున వాటిపై పర్మిషన్ రద్దు చేయాలని నిరుపేద విద్యార్థులకు న్యాయం చేసి ఫీజుల నియంత్రణ చేయాలని తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న రాష్ట్ర కార్యదర్శి కమల నరేష్ జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ సురేందర్ ప్రవీణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

**తహసిల్దార్ శ్రీనివాసరావు**



నూతనకల్, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మండల తహసిల్దార్ మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శితో పాటు అంగన్వాడి టీచర్లకు, వైద్య సిబ్బందికి పరిశుభ్రత, ప్లాంటేషన్, ప్రాపర్టీ టాక్స్‌లపై చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలి

**ఎంపీడీవో సునీత**



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో సునీత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. మానవ మనుగడకు జీవనాధారమైనటువంటి మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, పంచాయితీ కార్యదర్శి సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ లింగాల మల్లేష్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షులుగా నాగమణి రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మహిళా కాంగ్రెస్ కమిటీ నల్లగొండ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందిమళ్ల నాగమణి రెడ్డి నియామకం. మహిళా కాంగ్రెస్ కమిటీ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లగొండ పట్టణానికి చెందిన కందిమళ్ల నాగమణి రెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు గోపగాని మాధవి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియమించి నేడు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్లగొండ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ గారికి జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవికి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డికి నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డికి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌కి, మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే వేంటనే చెల్లించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు 5 వెల కోట్ల పైగా పేరుకుపోయి ఉన్నాయన్నారు. ఆ బకాయిలు గత ప్రభుత్వం సకాలంలో విద్యా సంస్థలకు అందజేయక పోవడం వల్ల అనేక విద్యా సంస్థలో చదువుకునే బిసి విద్యార్థులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు సహకరించాలని కోరారు. పోటీ పరీక్షల ద్వారా వృత్తి విద్యా కోర్సులో ఎంపికైన విద్యార్థులందరికీ ప్రభుత్వమే పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించాలని కోరారు. బిసి విద్యార్థులకు 10 వెల ర్యాంకు క్యాప్ పద్ధతిని ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

# బదిలీపై వెళ్లిన ఎస్సైని సన్మానించిన సీఐ

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీ కాగా శుక్రవారం యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎస్సై నాగుల ఉపేందర్, ఏఎస్ఐ ప్రకాష్, ఇతర పోలీస్ బృందం పాల్గొన్నారు.